

# నవభూమి
## కరీంనగర్
అనుబంధం

27 మే,2025 మంగళవారం పేజీలు:5

www.epaper.navabhoomi.in


### దండం పెడుతాం.. మా పొట్ట కొట్టకండి..
# గ్రామస్తులు విన్నపం



**పెద్దపల్లి, -నవభూమి:** ఇప్పటికే సింగరేణి మా గ్రామానికి చెందిన 980 ఎకరాల వ్యవసాయ భూమిని లాక్కుంది. ఇక మా బతుకులకు ఉపాధి హామీ పథకమే ఆధారం అయితే గ్రామాన్ని రామగుండం కార్పొరేషన్‌లో వీలినం చేస్తే బతుకు బండి సాగటం కష్టం%ెా% దండం పెడుతాం సారు మా పొట్ట కొట్టకండి అని అంతార్గం మండలం లింగాపూర్ గ్రామస్తులు సోమవారం కలెక్టరేట్ వద్ద అందోళన చేపట్టారు. అనంతరం అదనపు కలెక్టర్ దాసరి వేణుకు వినతి పత్రం సమర్పించారు.లింగాపూర్ జీపీనా? డివిజనా? లింగాపూర్ గ్రామ పంచాయతీనా? రామగుండం కార్పొరేషన్‌లో డివిజనా? అర్ధకానీ పరిస్ధితి ఉంది. 2018లో లింగాపూర్ గ్రామ పంచాయతీని రామగుండం కార్పొరేషన్‌లో విలీనం చేస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేశారు. దీంతో గ్రామస్తులు హైకోర్టును ఆశ్రయించారు. ఎట్టకేలకు విలీనాన్ని రద్దు చేస్తూ జీపీగా కొనసాగించాలని మరో జీవోను విడుదల చేసింది. ప్రత్యేక అధికారి, పంచాయతీ కార్యదర్శిని సైతం నియమించారు. ఇంత వరకు బాగానే ఉంది. కానీ ఇటీవల ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం లింగాపూర్ గ్రామాన్ని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేస్తూ జీవో జారీ చేయటంతో గ్రామస్తులు అందోళన చెందుతున్నారు. ఏ చిన్న పనికైనా 16 కిలో మీటర్ల దూరంలోని రామగుండం మున్సిపల్ కార్యాయాలనికి వెళ్లాల్సి వస్తుదని అవేదన చేందుతున్నారు. అంతేకాకుండా మాకు పని కల్పించే ఉపాధి హామీ పథకం పోతుందని మా పొట్టకొట్ట కండి సారూ అంటూ, గ్రామ పంచాయతీగానే కొనసాగించాలని కోరుతుతున్నారు.రోడ్డన పడుతాం.. : వేముల విజయ, లింగాపూర్ మాకు జీవనాధారం ఉపాధి హామీ పథకం.. మా ఊరును మున్సిపాలిటీలో కలిపితే ఉపాధి హామీ పని పోతుంది. ఇక రోడ్డు మీద పడుడే మా గ్రామాన్ని మున్సిపల్‌లో కలుపోద్దని అధికారులను, ఎమ్మెల్యేను కలిసినాం. హైకోర్టు దాకా పోయినం. విలీన జీవోను రద్దు చేసే దాకా పోరాటాలు చేసినం. ఎట్టకేలకు రద్దు జీవో రద్దు అయింది. ఇంతలోనే ఎమైందో కానీ మళ్లీ మున్సిపల్ కలుపుతూ జీవో వచ్చిందంటా మున్సిపల్‌లో కలిపితే ఇక రోడ్డున పడుడే.మమ్మల్ని గ్రామ పంచాయతీగానే ఉంచండి.. : నిమ్మరాజుల రవి, గ్రామస్తుడు లింగాపూర్ అంతర్గాం17 మా గ్రామం ఇప్పటికే సర్వస్వం కోల్పోయింది. గ్రామం పూర్తిగా గ్రామీణ నేపథ్యంలోనే ఉంటుంది. ఇక్కడ ప్రజలు రెక్కాడితేనే గానీ డొక్కాడదు. మున్సిపల్ కార్పోరేషన్‌లో మా గ్రామానికి కలిపి మాకు అన్యాయం చేయవద్దు. గ్రామంగా ఉంచితేనే గ్రామానికి కనీసం ఉపాధి హామీ పథకంతో పాటుగా ఇంటి పన్నులు, ఇతర పన్నులు అన్నీ తక్కువగానే ఉంటాయి. కాదని రామగుండం కార్పోరేషన్‌లో ఒక డివిజన్‌లో కలిపితే మాత్రం మా గ్రామానికి పూర్తిగా అన్యాయం చేసన వారు అవుతారు.

### కేటీఆర్ క్యాంప్ ఆఫీస్ వద్ద
# హైటెన్షన్



**రాజన్న సిరిసిల్ల,-నవభూమి:** జిల్లాలోని సిరిసిల్ల నియోజకవర్గంలోని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ క్యాంప్ కార్యాలయం వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి ఫోటో పెట్టేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు ప్రయత్నించారు. అయితే వారిని బీఆర్ఎస్ నేతలు అడ్డుకున్నారు. దీంతో ఇరువురి మధ్య తోపులాట చోటు చేసుకుంది. పరస్పరం దాడులు చేసుకున్నారు. ఈ దాడుల్లో పలువురికి గాయాలయ్యాయి. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు ఇరు పార్టీల కార్యకర్తలను చెదరగొట్టేందుకు లాఠీఛార్జ్ చేశారు. అనంతరం కాంగ్రెస్ కార్యకర్తలను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. అయితే సీఎం డౌన్ డౌన్ అంటూ బీఆర్ఎస్ శ్రేణులు నినాదాలు చేయగా.. మరోవైపు కేటీఆర్ డౌన్ డౌన్ అంటూ కాంగ్రెస్ కార్యకర్తల నినాదాలతో ఆ ప్రాంతం దద్దరిల్లింది.ఇటీవల ప్రభుత్వ కార్యక్రమాల్లో ఎమ్మెల్యేగా ఉన్న కేటీఆర్ ఫోటో పెట్టడం లేదని పలు సందర్భాల్లో బీఆర్ఎస్ నేతలు ప్రోటోకాల్ విషయంలో ఆందోళనకు దిగారు. తాజాగా కాంగ్రెస్ కార్యకర్తలు సీఎం రేవంత్ రెడ్డి ఫోటోను కేటీఆర్ క్యాంప్ కార్యాలయంలో ఎందుకు పెట్టకూడదంటూ ప్రశ్నిస్తూ.. సీఎం ఫోటోతో కేటీఆర్ క్యాంపు కార్యాలయంలో దూసుకెళ్లేందుకు ప్రయత్నించారు. దీంతో గేటు వద్దే బీఆర్ఎస్ కార్యకర్తలు వారిని అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఇరు పార్టీల నేతల మధ్య తీవ్ర వాగ్వివాదం నెలకొంది.తోపులాట చోటు చేసుకోగా... ముగ్గురు కార్యకర్తలకు గాయాలయ్యాయి. దాదాపు 15 నిమిషాల పాటు రెండు పార్టీల నేతలు ఒకరికొకరు వ్యతిరేకంగా నినాదాలు చేసుకున్నారు. వెంటనే కాంగ్రెస్ శ్రేణులను అరెస్ట్ చేశారు పోలీసులు. అలాగే కేటీఆర్ కార్యాలయం వద్ద భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. ఒక్కసారిగా జరిగిన ఈ ఘటనతో సిరిసిల్లలో టెన్షన్ వాతావరణం నెలకొంది. కేటీఆర్ క్యాంపు ఆఫీసు వద్ద మరల ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీగా చేరుకుంటున్నారు.

### పాకిస్థాన్‌కు బుద్ధి చెప్పిన
# భారత సైన్యం




# కానిస్టేబుళ్ల బదిలీలకు రంగం సిద్ధం



# కానిస్టేబుళ్ల బదిలీలకు రంగం సిద్ధం

**కరీంనగర్ -నవభూమి:** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో పనిచేస్తున్న సివిల్ కానిస్టేబుళ్ల సాధారణ బదిలీలకు రంగం సిద్ధమైంది. కమిషనరేట్‌లో వివిధ పోలీసు ఠాణాలు, సీఐ, ఏసీపీ కార్యాలయాలతో పాటు స్పెషల్ బ్రాంచి, టాస్క్‌ఫోర్స్ వంటి విభాగాల్లో విధులు నిర్వహి స్తున్న సివిల్ కానిస్టేబుళ్ల బదిలీలకు కసరత్తులు నడుస్తున్నాయి. ఒకే పోలీసు ఠాణాలో 3 ఏళ్లు సర్వీసు పూర్తి చేసిన కానిస్టేబుళ్లు బదిలీలకు అర్హులుగా పేర్కొంటూ, వీరికి కౌన్సెలింగ్ ద్వారా బదిలీలు చేసేందుకు పోలీస్‌కమిషనర్ గౌస్ ఆలం ఉత్తర్వులు జారీ చేశారు. మూడేళ్లుగా ఒకే చోట పనిచేస్తున్న కానిస్టేబుళ్లకు మరో ఠాణాకు బదిలీ చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. మూడు సంవత్సరాల సర్వీసు పూర్తి అయిన కానిస్టేబుళ్లు కమిషనరేట్ వ్యాప్తంగా 69 మంది ఉన్నట్లు గుర్తిం చారు. ఈ 69 మంది కానిస్టేబుళ్లు ఐదు పోలీసు టాణాలను ఎంపిక చేసుకుని సీపీఓలో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఒక్కో కానిస్టేబుల్‌కు ఐదు పోలీసు ఠాణాలను కోరుకునేందుకు (ఆప్షన్) అవకాశం కల్పించారు. ప్రాధాన్యతాక్రమంలో ఎంపిక చేసుకుని దరఖాస్తులను సీపీ కార్యాలయంలో అందజేయాల్సి ఉంటుంది. అయితే కానిస్టేబుళ్లు వారి స్వంత మండలం కాకుండా ఇతర పోలీసు ఠాణాలను మాత్రమే బదిలీలకు ఎంపిక చేసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దరఖాస్తుల స్వీకరణకు ఈ నెల 30న చివరి గడువుగా విధించారు. గడువులోగా 69 మంది కానిస్టేబుళ్లు దర ఖాస్తు చేసుకున్న అనంతరం జూన్ నెలలో వీరందరికీ బదిలీలు చేయనున్నారు. వేసవి సెలవులు పూర్తయ్యేలోగా బదిలీలు పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. కొత్తగా బదిలీ అయిన కానిస్టేబుళ్ల పిల్లలు స్థానికంగా పాఠశాలల్లో, కళాశాలల్లో చేరేందుకు సమస్య రాకుండా వారు బదిలీ అయిన చోటనే పిల్లల చదువులు నడిచే విధంగా జూన్ 2వ వారంలోగా బదిలీలు చేసేందుకు చర్యలు తీసుకున్నారు.ఫ గతంలో కానిస్టేబుళ్ల బదిలీలకు 5



సంవత్సరాల సర్వీసు ఉండేది. మూడేళ్ల క్రితం నుంచి మూడేళ్ల సర్వీసు విధానాన్ని అవలంభిస్తున్నారు. గతంలోని మాదిరిగానే 5 ఏళ్లు సర్వీసు పూర్తి చేసినవారికే బదిలీలుంటే బాగుండునని పట్టణాలలో పనిచేస్తున్న సిబ్బంది కోరుకుంటుండగా, మారుమూల మండలాలలో పనిచేసేవారు మాత్రం మూడేళ్ల సర్వీసునే కొనసాగించాలని కోరుకుంటున్నారు. మరి కొద్ది రోజుల్లో కానిస్టేబుళ్లకు హెడ్‌కానిస్టేబుల్‌గా పదోన్నతులు రానుం డటంతో అప్పుడు కానిస్టేబుల్ ఖాళీ అయ్యే అవకాశముంది. మళ్లీ మరికొందరికి బదిలీ అవకాశముంటుందని చెబుతున్నారు. హోంగార్డుల బదిలీలు కూడా త్వరలో చేపట్టే అవకాశముంది. కాళేశ్వరం సరస్వతి పుష్కరాల నేపథ్యంలో హోంగార్డులు కొందరు అక్కడ విధుల్లో ఉండటం కారణంగా బదిలీలు జరగలేదని సమచారం. పుష్కరాలు పూర్తి అయిన వెంటనే హోంగార్డుల బదిలీలను కూడా పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీస్‌కమిషనర్ కసరత్తులు పూర్తి చేసినట్లు సమాచారం. ఎస్సై బదిలీలు కూడా జరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఇటీవలనే కమిషనరేట్‌లో 9 మంది ఏఎస్ఐలకు ఎస్ఐలుగా పదోన్నతి లభించింది. ప్రస్తుతం వీరందరూ పాత పోస్టింగ్‌ల్లోనే ఎస్ఐగా పనిచేస్తున్నారు. పదోన్నతులు పొందినవారితో పాటు మరి కొందరు ఎస్సైలకు బదిలీలు జరిగే అవకాశముంది.

## నెలకోసారి వచ్చే కేటీఆర్‌కు ప్రొటోకాల్ ఎందుకు?




**తంగళ్లపల్లి -నవభూమి:** నెలకొకసారి నియోజకవర్గానికి వచ్చే కేటీ ఆర్‌కు ప్రొటోకాల్ ఎందుకని యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మునిగెల రాజు ప్రశ్నించారు. ఆదివారం తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యా లయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజలు కేటీఆర్ గెలి పించింది ప్రజా సమస్యలు తీర్చడానికా? విదేశీ టూర్లు పోవడానికా ప్రజల్లో ఉండని నాయకుడికి ప్రొటోకాల్ ఎందుకు అని ప్రశ్నించారు. ఎన్నికల్లో గెలవక పోయిన అధికార పార్టీ నేతగా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలే తన ప్రొటోకాల్‌గా పనిచేస్తున్న వ్యక్తి కేకే మహేందర్‌రెడ్డి అని అభివర్ణించారు. కేటీఆర్ ఎమ్మెల్యేగా తన బాధ్యత మరిచిపోవడంతోనే ప్రజల పట్ల తనకున్న బాధ్యతను కేకే నిర్వర్తిస్తున్నాడని అన్నారు. ఓ ప్రభుత్వ కార్యాలయాన్ని పార్టీ నేతలు బర్త్‌డే పార్టీలకు, విందు పార్టీలకు ఉపయోగించుకుంటున్న వారు ప్రొటోకాల్ గురించి మాట్లాడేదని మీరా నాయకులా అని ఎద్దేవా ఏశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలకు అండగా ఉంటున్న కేకే మహేందర్ రెడ్డి ప్రజల మన్ననలు పొందుతుంటే బీఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేకపోతు న్నారని విమర్శించారు. ప్రొటోకాల్ గురించి బీఆర్ఎస్ నాయకులు మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ బీఆర్ఎస్ నాయకులకు అడ్డాగా మారిందని బర్డ్ డే పార్టీలకు, విందులకు నిలయంగా మారిందని విమ ర్శించారు. ఏ ప్రొటోకాల్ ప్రకారం బీఆర్ఎస్ నాయకులు క్యాంప్ కార్యాలయంలో విందులు చేసుకుంటున్నారని ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఫొటోను ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో పెట్టకపోవడం బాధాకరం అని.. ప్రొటోకాల్ గురించి మాట్లాడే బీఆర్ఎస్ పార్టీ నేతలకు ఈ విషయంలో ప్రొటోకాల్ గుర్తుకు రాలేదా అని మండిపడ్డారు. ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో సీఎం రేవంత్‌రెడ్డి ఫొటో పెట్టకపోతే కాంగ్రెస్ శ్రేణులు ముఖ్యమంత్రి ఫొటో పెట్టడం ఖాయమన్నారు. ఈ సమావేశం లో ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు సాయిప్రసాద్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎగుర్ల ప్రశాంత్, సోషల్ మీడియా జిల్లా అధ్యక్షుడు గడ్డం మధుకర్, వినోద్, శ్రీనివాస్, అనిల్, దేవదాస్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపాలన అధికారుల నియామక పరీక్షను పరిశీలించిన కలెక్టర్

**కరీంనగర్ -నవభూమి:** నగరంలోని సప్తగిరికాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన గ్రామపాలన అధికారుల(జీపీవో) నియామక పరీక్షను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదివారం పరిశీలించారు. గత ప్రభుత్వం రద్దు చేసిన వీఆర్వో, వీఆర్ఏలను తిరిగి రెవెన్యూ శాఖలోకి తీసుకునేందుకు గ్రామాల్లో రెవెన్యూ సేవల పున రుద్ధరణ కోసం గ్రామపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నది. ఈ మేరకు జీపీవో పోస్టులకు దరఖాస్తు చేసుకున్న వీఆర్వో, వీఆర్ఏలకు పరీక్ష నిర్వహించారు. 189 మంది వీఆర్వో, వీఆర్ఏలు ఈ పోస్టుల కోసం దరఖాస్తు చేసుకోగా 172 మంది పరీక్షకు హాజరయ్యారు. రాత పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి ఏర్పా ట్లను పరిశీలించారు. అభ్యర్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీకిరణ్, డీఆర్వో పవన్‌కుమార్, రెవెన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, నెహ్రూ యువకేంద్ర కో-ఆర్డినేటర్ రాంబాబు, డీవైఎస్వో శ్రీనివాస్, ఏవో సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# సొంతింటి కలను సాకారం చేసుకోవాలి

**సిరిసిల్ల-నవభూమి:** పభుత్వం అందించే సహాయా న్ని పొంది తమ సొంతింటి కలను సాకారం చేసుకోవాలని,ఇంటి నిర్మాణం పురోగతి ప్రకారం పారదర్శకంగా ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని, ఎవరికి ఒక రూపాయి ఇవ్వడానికి వీలు లేదని, ఎక్కడా పైరవీ చేయాల్సిన అవసరం లేదని కలెక్టర్ సందీ ప్‌కుమార్ ఝా స్పష్టం చేశారు. ఆదివారం సిరిసిల్లలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో రెండో విడత కింద 764 ఇంది రమ్మ ఇళ్ల ఉత్తర్వు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడాతూ ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పొం దిన వారంతా త్వరగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని అన్నారు. ఇంటిస్థలం, భూమిపత్రాలు ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇండ్ల ఉత్తర్వులు పత్రాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. సిరిసిల్లలో 764 మందిని పారదర్శకంగా అర్హులుగా ఎంపిక చేసి ఉత్తర్వుపత్రాలు పంపిణీ చేశామని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు నాలుగు దశలలో రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందు తుందని, 400చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగుల లోపు ఇంటి నిర్మాణం చేసుకోవాలని స్పష్టం చేశారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తయిన తర్వాత రూ.లక్ష, గోడలు నిర్మిస్తే రూ.లక్ష స్లాబ్ నిర్మించిన తరువాత రూ.2లక్షలు ,ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో రూ లక్ష లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని వెల్లడించారు.పత్రాలు ఇవ్వడం సంతోషం..జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ప్రతి వారం నిర్వ హించే ప్రజావాణికి ప్రజలు వచ్చి తమకు ఇండ్లు ఇప్పించాలని కోరేవారని కలెక్టర్ గుర్తు చేశారు. అలాంటి పేదలకు ప్రభుత్వం తరఫున ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను ఇవ్వడం



సంతోషంగా ఉందని అన్నారు.ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం..ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ప్రభుత్వం పూర్తి సహకారం అంది స్తుందని, ఇసుక అందుబాటులో పెడతామని కలెక్టర్ తెలిపారు. ఇంటి నిర్మాణానికి అవసరమైన ఇసుక కోసం సంబంధిత వార్డ్ ఆఫీసర్లు తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఇసుక ఉచితంగా ఇస్తుందని వెల్లడించారు. రవాణా ఛార్జీలు చెల్లించాలని సూచించారు. నిరుపేదలకు పెట్టుబడి లేనిపక్షంలో మెప్మా నుంచి రుణం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సిరిసి ల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ వెలుముల స్వరూపారెడ్డి, హౌ సింగ్ పీడీ శంకర్, డిఆర్డిఓ శేషాద్రి, మున్సిపల్ కమిషనర్ వాణి, ఇంది రమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్థాన్‌కు బుద్ధి చెప్పిన భారత సైన్యం

**కళ్యాణ్‌నగర్-నవభూమి:** భారత సైనికు లు ఆపరేషన్ సిందూర్‌ను విజయవంతం చేసి పాకిస్థాన్‌కు గట్టి బుద్ధి చెప్పారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి, ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి, మాజీ ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య అన్నారు. శనివారం రాత్రి భారత సైనికులకు మద్దతు గా 'మనం సైతం దేశం కోసం తిరంగా యాత్ర'ను గోదావరిఖని చౌరస్తా నుంచి రీగల్ షూమార్ట్, లక్ష్మీనగర్, కళ్యాణ్‌నగర్ గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత్‌ను ఓడించాలని విదేశీ శక్తులు కుట్ర పన్నినప్పటికీ ఆపరేషన్ సిందూర్‌ను భారత బలగాలు విజయవం తం చేశాయన్నారు. దేశం కోసం ప్రధాని నరేంద్ర మోదీ ఎనలేని కృషి చేస్తున్నారని, ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచిన మోదీ భారత్‌ను స్వయంగా ఎదగ డానికి కృషి చేస్తున్నారని తెలిపారు. రక్షణ వ్యవస్థను పటిష్ఠ పరిచారని, మన దేశ సైనికులు వైమానిక రక్షణ దళాలు పాకిస్థాన్ కు, ఉగ్రవాదులకు దిమ్మ తిరిగేలా బుద్ధి చెప్పార న్నారు. నరేంద్రమోదీ 24 గంటలు దేశ రక్షణ కోసం కృషి చేస్తున్నారని, దేశా న్ని అభివృద్ధి పథంలో న డిపిస్తున్నారని తెలిపా రు. కార్యక్రమంలో బీజే పీ నాయకులు మేరుగు హన్మంతుగౌడ్, బల్మూరి వనిత, అమరేందర్‌రావు, పిడుగు కృష్ణ, కోమళ్ల మహేష్, జక్కుల నరహరి, గుండబోయిన భూమయ్య, కోడూరి రమేష్, ముస్లీం మైనార్టీ నాయకులు నజీమోద్దీన్, హమీద్ పాల్గొన్నారు.



## భక్తజన సంద్రం.. రాజన్న ఆలయం



**వేములవాడ -నవభూమి:** పేదల దేవుడు.. కోడెమొక్కుల దేవుడుగా ప్రసిద్ధి చెందిన వేములవాడ రాజన్న ఆలయం ఆదివారం భక్తజన సంద్రంగా మారింది. వివిధ ప్రాంతాల నుంచి సుమారు 60వేల మంది భక్తులు తరలివచ్చినట్లు ఆలయాధికారులు అంచనా వేశారు. శ్రీరాజరాజేశ్వర స్వామివారి దర్శనం కోసం భక్తులు ఉదయాన్నే ఆలయ ధర్మగుండంలో పవిత్రస్నానాలను ఆచరించి కల్యాణ కట్టలో తలనీలాలు సమర్పించుకున్నారు. ఆయా క్యూలైన్‌ల ద్వారా ఆలయంలోకి చేరుకున్న భక్తులు శ్రీపార్వతిపరమేశ్వరులను దర్శించుకున్నారు. రాజన్నకు ఎంతో ప్రీతిపాత్రమైన కోడెమొక్కు చెల్లించుకున్నారు. అనుబంధ ఆలయాల్లో ప్రత్యేక పూజలో పాల్గొని తిరిగి ప్రయాణమయ్యారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఈవో వినోద్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏఈవోలు, సూపరింటెండెంట్‌లు, పీఆర్వో ఏర్పాట్లను పర్యవేక్షించారు. మాస శివరాత్రి సందర్భంగా రాజన్న ఆలయ అర్చకులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం శ్రీస్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, పరివార దేవతార్చనలు, సాయంత్రం ఆలయ అద్దాల మండపంలో మహాలింగార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అంతే కాకుండా ముస్తాబాద్ మండలం రాజక్కపేట గ్రామానికి చెందిన కోమటిరెడ్డి రాజిరెడ్డి సరిత దంపతులు రాజన్న నిత్యాన్నదాన సత్రానికి లక్ష రూపాయలు విరాళంగా ఏఈవో శ్రావణ్‌కుమార్‌కు చెక్కును అందజేశారు.రాజన్న సేవలో సినీ డైరెక్టర్..వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారిని తెలుగు సినీ డైరెక్టర్, ప్రొడ్యూసర్ ముద్దం నరేష్‌వర్మ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. రాజన్నకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ అర్చకులు ఆశీర్వచనం ఇచ్చి రాజన్న ప్రసాదాన్ని అందజేశారు.

## సొంతిల్లు పేదవారి ఆత్మగౌరవ ప్రతీక

**కోనరావుపేట -నవభూమి:** పేదవారి ఆత్మగౌరవ ప్రతీక సొంత ఇల్లు అని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. కోనరావుపేటలో మండల కేంద్రంలో శనివారం రెండో విడత లో 561 ఇందిరమ్మ ఇళ్ల మంజూరి ఉత్తర్వులు కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాము ఇచ్చిన హామీ మేర కు ఇంటిస్థలం, భూమి పత్రాలు ఉన్న పేదలకు ఇంది రమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశామని తెలి పారు. వేములవాడ నియోజకవర్గంలో 3500 ఇందిర మ్మ ఇళ్లకు మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. నిర్ణీత సమయం, ప్రభుత్వం సూచించిన కొలతల ప్రకారం ఇల్లు నిర్మించుకొని సహాయం పొం దాలన్నారు. 561 మంది లబ్ధిదారులను పారదర్శకంగా అర్హులుగా ఎంపిక చేసి ఉత్తర్వులు పంపిణీ చేశామని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని, 400చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగుల లోపు ఇంటి నిర్మాణం చేసుకోవాలని స్పష్టం చేశారు. 4 దశలో గ్రీన్‌చానల్ ద్వారా ఆర్థిక సహాయం అందుతుం దని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చ కాయల ఎల్లయ్య, వైస్‌చైర్మన్ తాళ్లపెల్లి ప్రభాకర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కేతిరెడ్డి జగన్మో హన్ రెడ్డి, మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషాతో పాటు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు, తహ సీల్దార్ వరలక్ష్మి, హౌసింగ్ పిడి శంకర్, సంబంధిత అధికారు లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# అకాల వర్షం.. అన్నదాతకు నష్టం

**జగిత్యాల-నవభూమి:** జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి రెవెన్యూ డివిజన్లలో నాలుగు రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిచి రైతులు ఆందోళన చెందుతున్నారు. తడిచిన ధాన్యం మొలకెత్తడం, బూజు పట్టడంతో నష్టం వాటిల్లుతోంది. వర్షం కారణంగా కొనుగోలు కేంద్రాలు బురదమయం కావడం, వరద నీటితో నిండిపోవడంతో లారీలు లోపలికి వెళ్లలేక రోడ్లపై నిలిపివేస్తున్నారు. రైతులు ట్రాక్టర్ల ద్వారా ధాన్యాన్ని రోడ్లపైకి తరలిస్తున్నారు. ఒక ట్రాక్టర్ లోడింగ్‌కు కూలీలు, కిరాయితో కలిసి రూ.600 వరకు వ్యయం చేస్తున్నారు. టార్పాలిన్ కవర్ల కిరాయి అదనపు భారంగా మారుతోంది. ధాన్యాన్ని ఒక చోట నుంచి మరొకచోటికి మార్చడం, కవర్లు కప్పడం వంటి పనులతో రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలు ప్రాంతాల్లో ఆలస్యంగా దిగుబడి వచ్చిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తడుస్తోంది.ఫవర్షంతో ఇక్కట్లు జిల్లాలో ధాన్యం సేకరణకు అకాల వర్షాలు అడ్డంకులను సృష్టిస్తున్నాయి. జిల్లాలో యాసంగి ధాన్యం సేకరణకు మొత్తం 428 కొనుగోలు కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. ఈసీజన్‌లో సుమారు 5.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని అంచనా వేశారు. ఈనెల 24వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా 4,07,178 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని అధికారులు సేకరించారు. ఇందులో 67,747 మంది రైతుల నుంచి రూ.939.19 కోట్ల విలువ గల 4,05,133 మెట్రిక్ టన్నుల దొడ్డు ధాన్యం, 268 మంది రైతుల నుంచి రూ.4.74 కోట్ల విలువ గల 2,045.080 మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం సేకరించారు. ఇప్పటివరకు 58,171 మంది రైతులకు 3,31,783.320 మెట్రిక్ టన్నుల ధాన్యానికి సంబంధించిన రూ. 769.74 కోట్ల డబ్బులను ఖాతాల్లో జమ చేశారు. వంద శాతం కొనుగోలు పూర్తి అయిన 194 కేంద్రాలను అధికారులు మూసివేశారు.ఫజిల్లాలో జోరుగా వర్షం..జిల్లా వ్యాప్తంగా నాలుగు రోజులు జోరుగా వర్షం కురిసింది. జిల్లాలో ఈనెల 21వ తేదీన 248.2 మిల్లీ మీటర్ల వర్షం కురవగా సగటు వర్షపాతం 12.4 మి.మీగా నమోదైంది. 22వ తేదీన 572.7 మి.మీ.గా వర్షం కురవగా సగటు వర్షపాతం 28.6 మి.మీగా, 23న 835.6 మి.మీల వర్షం కురవగా సగటు వర్షపాతం 41.8 మి.మీగా, 24న 510.మి.మీల వర్షం కురవగా సగటు వర్షపాతం 25.5 మి.మీగా నమోదైంది. ఈనెల 25న 86.4 మి.మీల వర్షం కురవగా సగటు వర్షపాతం 4.3 మి.మీగా నమోదైంది.ఫపరిష్కారానికి చర్యలు..జిల్లాలో ధాన్యం సేకరణను వేగవంతం చేయడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకుంటున్నారు. గత నెలలో మిల్లుల వద్ద ధాన్యం తరలింపు ఆలస్యమైనప్పటికీ పరిష్కారంపై అధికారులు దృష్టి సారించడంతో వేగవంతమైంది. అకాల వర్షాలు, తూకం, లోడింగ్‌కు అడ్డంకిగా మారుతున్నాయి. రైతులు ధాన్యాన్ని కాపాడుకునేందుకు కాల్వలు తీసి, కవర్లు మార్చి శ్రమిస్తున్నారు. పలు కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని కలెక్టర్ సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ బీఎస్ లత పరిశీలించారు. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల, కోరుట్ల ఎమ్మెల్యేలు డాక్టర్ మాకునూరి సంజయ్ కుమార్, డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డిలు పలు కేంద్రాలను సందర్శించి పరిస్థితిని పర్యవేక్షించారు.వానలు దెబ్బతీస్తున్నాయ్..-ముంజం రాజేందర్, రైతు, తిప్పన్నపేట ఈయేడు ధాన్యం దిగుబడి అధికంగా వచ్చింది. వడ్లను కొనుగోలు కేంద్రానికి తెచ్చి పది రోజులు దాటింది. మొన్ననే మాయిశ్చర్ వచ్చింది. తూకం వేయడానికి నా సీరియల్ నంబరు వచ్చే సరికి వానలు మొదలయ్యాయి. మూడు రోజుల నుంచి వానలతో కవర్లు కప్పుడు, కాలువలు తీసుడే అవుతోంది. అయినా వడ్లు తడుస్తున్నాయి. దీంతో నష్టం తప్పేలా లేదు. సుమారు 90 క్వింటాళ్ల ధాన్యాన్ని విక్రయించడానికి ప్రైవేటు మిల్లుకు తరలించాను.ప్రతీ ధాన్యం గింజను కొంటాం అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ అన్నదాతలు పండించిన చివరి ధాన్యపు గింజనూ మద్దతు ధర అందించి కొనుగోలు చేస్తాం. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. రాష్ట్రంలోనే ధాన్యం కొనుగోళ్లలో తృతీయ స్థానంలో జిల్లా నిలిచింది. ఇటీవల కురుస్తున్న అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది. అవసరమయితే కేంద్రాల్లో హమలీల సంఖ్యను పెంచి కొనుగోళ్లు పూర్తి చేస్తాం. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన డబ్బులను సైతం ఎప్పటికప్పుడు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నాం.



# బకాయిల ఊబిలో విద్యుత్ శాఖ

**కరీంనగర్ -నవభూమి:** విద్యుత్ శాఖకు ప్రభుత్వ కార్యాలయాల బకాయిలు గుదిబండగా మారాయి. స్థానిక సంస్థలైన గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, హెల్త్ డిపార్ట్‌మెంట్, పోలీస్ శాఖల్లో సైతం పెద్ద మొత్తంలో బకాయిలు పేరుకుపోయాయి. జిల్లాలో వివిధ సంస్థలు, ప్రభుత్వ శాఖలు ఎన్‌పీడీసీఎల్‌కు 3,599 కోట్ల 97 లక్షల రూపాయలు చెల్లించాల్సి ఉన్నది. ఇరిగేషన్, మిషన్ భగీరథ శాఖల బకాయిలు 3,460 కోట్ల 75 లక్షల 60 వేలు ఉండగా మిగతా శాఖలు కలిపి 139.21 కోట్ల రూపాయలు ఉన్నాయి. మున్సిపల్ శాఖ 86.16 కోట్లు, పంచాయతీరాజ్‌శాఖ 39.94 కోట్లు బకాయిలుగా చెల్లించాల్సి ఉంది. నెల వారీగా చెల్లించే విధానం లేకపో వడంతో ప్రభుత్వ శాఖల బకాయిలు పేరుకుపోతున్నాయి. బకాయిలను దశలవారీగా చెల్లించాలని ఆయా శాఖల ఉన్నతాధికారులను కోరుతున్నామని విద్యుత్ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. జిల్లాలో ప్రభుత్వ కార్యాలయాలు, వాటి పరిధిలోని ఇతర వినియోగాల నిమిత్తం నెలనెలా వచ్చే బిల్లులక పొంతన లేకుండా చెల్లింపులుంటున్నాయని, దీంతో ప్రతి నెలా పెండింగ్ బకాయిలు ఉంటాయని, అవి పేరుకుపోయి సంస్థకు భారంగా మారాయని విద్యుత్ అధికారులు పేర్కొంటున్నారు. ఆయా శాఖల్లో సంబంధిత పద్దు కింద నిధులు విడుదలైతే తప్ప బిల్లులు చెల్లించే పరిస్థితి ఉండదు. ప్రభుత్వ కార్యాలయాలు కావడంతో నోటీసులివ్వడం తప్ప డిస్ కనెక్ట్ చేయలేని పరిస్థితి. గృహ వినియోగదారులు, వాణిజ్య, పారిశ్రామిక, ఇతర వినియోగదా రులకు వర్తింపజేసినంత కఠినంగా బిల్లుల చెల్లింపునకు ఈ శాఖలపై ఒత్తిడి చేయలేని పరిస్థితి ఉంది.పాలకవర్గాలు లేక పేరుకుపోతున్న బకాయిలు జిల్లాలో పేరుకుపోయిన విద్యుత్ బిల్లుల బకాయిల్లో అత్యధికంగా స్థానిక సంస్థలైన పంచాయతీలు, మున్సిపాలిటీ, హెల్త్ డిపార్ట్‌మెంట్, రెవెన్యూశాఖ, పోలీస్‌శాఖల్లో ఉన్నాయి. ప్రధానంగా మున్సిపాలిటీలో పెండింగ్ బిల్లులు అత్యధికంగా 86 కోట్ల 16 లక్షల 91 వేల రూపాయలు దాటాయి. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలకు సంబంధించి కార్యాలయాలు, తాగునీటి పథకాలు, వీధి దీపాల నిర్వహణకు విద్యుత్ వినియోగం ఎక్కువగా ఉంటుంది. దీంతో ఈ సంస్థల పద్దుల కింద కనెక్షన్లకు విద్యుత్ బిల్లులు భారీగా వస్తున్నాయి. అయితే వీటికి పాలకవర్గాలు లేకపోవడంతో కేంద్రం నుంచి రావాల్సిన గ్రాంట్లు, కేంద్ర ఆర్థిక సంఘం నిధులు నిలిచాయి. ఫలితంగా ఈ సంస్థల విద్యుత్ బిల్లుల చెల్లింపు సామర్థ్యం తగ్గింది. గ్రామ పంచాయతీలతో పోల్చితే మున్సిపాలిటీలకు ఆస్తి, ఇంటి పన్నుల వసూళ్లతో కొంత రెవెన్యూ వస్తుండ గా వాటిని అత్యవసర పనులకు వినియోగిస్తున్నారు. దీంతో విద్యుత్ బిల్లులు వస్తుంటే విద్యుత్ సంస్థకు చెల్లించేది తక్కువే. మిగిలిన బిల్లు పెండింగ్‌లో ఉంటోంది. గ్రామ పంచాయతీలకు నెలనెలా సుమారు 3.61 కోట్ల రూపాయల వరకు బిల్లులు వస్తుంటే అందులో కేవలం రెండు మూడు లక్షల వరకే చెల్లింపులు ఉంటు న్నాయి. మున్సిపాలిటీవి 86 కోట్ల రూపాయల పైచిలుకు పెండింగ్ ఉండగా గ్రామ పంచాయతీలవి 39 కోట్ల రూపాలయకు పైనే పెండింగ్ బిల్లులు ఉన్నాయి.శాఖల వారీగా బకాయిలు గ్రంథాలయాలు 0.55 లక్షలు, వ్యవసాయం 16.17 లక్షలు, ఎనిమల్ హస్పెండరీ 1.7 లక్షలు, ఆర్టీసీ 41 వేలు, సెంట్రల్ గవర్నమెంట్ 2.6 లక్షలు, చైల్డ్ వెల్ఫేర్ 1.92 లక్షలు, కో-ఆపరేటివ్ 69 వేలు, విద్యాశాఖ 16.71 లక్షలు, ఎండోమెంట్స్ 36 వేలు, ఫిషరీష్ 1.1 లక్షలు, ఫారెస్ట్ శాఖ 6.71 లక్షలు, హెల్ట్ డిపార్ట్‌మెంట్ 5 కోట్ల 16 లక్షల 57 వేలు, ఇన్‌కం టాక్స్ శాఖ 1.74 లక్షలు, ఇరిగేషన్, మిషన్ భగీరథ 3,460 కోట్ల 75.60 లక్షలు, ఐటీ, కమ్యూనికేషన్ డిపార్ట్‌మెంట్ 74 వేలు, జుడిషియల్ 41 వేలు, లేబర్ డిపార్ట్‌మెంట్ 15.31 లక్షలు, మైనార్టీ వెల్ఫేర్ శాఖ 3.87 లక్షలు, మున్సిపాలిటీ 86.16కోట్లు, పంచాయతీరాజ్‌శాఖ 39.94 కోట్లు, పోలీస్‌శాఖ 2.29 కోట్లు, ఆర్అండ్‌బి 28.84 లక్షలు, రైతు వేదిక 7.52 లక్షలు, రిజిస్ట్రేషన్ శాఖ 6.23 లక్షలు, రెవెన్యూశాఖ 4 కోట్ల 44 లక్షల 16 వేలు, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ 38 వేలు, స్పోర్ట్స్ 2.4 లక్షలు, తెలుగు అకాడమీ 11 వేలు, ట్రెజరీ 12 వేలు, ఉర్దూ అకాడమీ 60 వేలు, వెటర్నరీ 4.80 లక్షలు, విద్యుత్ బకాయిలు మొత్తం 3,599 కోట్ల 97 లక్షల 47 వేల రూపాయలు ఉన్నాయి.సకాలంలో బిల్లులు చెల్లించి సంస్థకు సహకరించాలి టీజీఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ మేక రమేష్‌బాబు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ శాఖల్లో విద్యుత్ బిల్లులు కోట్లలో పెండింగ్‌లో ఉన్నాయి.



## కేసీఆర్ ఆదేశాలను పాటిస్తాం



**కరీంనగనర్ -నవభూమి:** బీఆర్ఎస్ ప్రజాస్వామ్య పార్టీ, ప్రతి ఒక్కరి అభిప్రాయాలను తెలియజేయవచ్చు. కేసీఆర్ తమ నాయకుడు ఆయన ఆదేశాలను పాటిస్తామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పేర్కొన్నారు. ఆదివారం కరీంనగర్ శివారు 20వ డివిజన్ ఆరపల్లిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్సీ కవిత కేసీఆర్‌కు రాసిన లేఖపై ఆయన మాట్లాడారు. ఎమ్మెల్సీ కవిత తమ అభిప్రాయాన్ని బహిరంగ లేఖ రాయడం కాకుండా కేసీఆర్‌కు వ్యక్తిగతంగా విషయాలను చెప్పి ఉంటే బాగుండేదన్నారు. కేటీఆర్ చేసిన వ్యాఖ్యలతో ఏకీభవిస్తున్నట్లు తెలిపారు. కవిత పార్టీ పెట్టడం అనేది ఊహాగానాలే అని కొట్టి పడేశారు. ఎన్నారైల ఆధ్వర్యంలో జూన్ 2వ తేదీన అమెరికాలోని డల్లాస్‌లో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేడుకలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు జిల్లాకు చెందిన ఎమ్మెల్యే పాడి కౌశిక్, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ హాజరవుతున్నట్లు తెలిపారు. అమెరికాలో ఎన్నారైల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆవిర్భావ వేడుకలకు ఎమ్మెల్యేలందరూ హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ నెల 31వ తేదీన న్యూయార్క్‌లో బీఆర్ఎస్ ప్రిలిమినరీ సమావేశం ఉంటుందని సుమారు 12 రోజుల పాటు పర్యటన ఉంటుందని తెలిపారు.అభివృద్ధి పనులకు భూమి పూజ కరీంనగర్ పట్టణంలోని 20వ డివిజన్‌లో స్మశానవాటిక నిర్మాణానికి 15వ ఫైనాన్స్ నిధుల నుంచి సుమారు 49.50లక్షల రూపాయలు వెచ్చించి అభివృద్ధి పనులకు, ఆరపల్లి నుంచి రాణిపూర్, నగునూర్ దుర్గామాత ఆలయానికి వెళ్లే దారిలో సాధారణ నిధుల ద్వారా సుమారు 12లక్షల రూపాయలు వెచ్చించి కల్వర్టు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, మాజీ కార్పొరేటర్‌లు తుల బాలయ్య, జంగిలి సాగర్, జంగిలి ఐలేందర్ యాదవ్, దిండిగాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**సిరిసిల్ల-నవభూమి:** గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ తెలిపారు. సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్‌లో శనివారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లో హైదరాబాదు నుంచి సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ ఆదివారం జరిగే గ్రామ పాలన అధికారి పరీక్షల నిర్వహణపై కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్షించారు. ఈ సందర్భంగా సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ ఆదివారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు జరిగే గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహిం చాలని, జిల్లాలో నోడల్ అధికారి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు ఉదయం 8 గంటల వరకు జవాబు పత్రాలను, 9.20 గంటల వరకు ప్రశ్నా పత్రాలను తరలించాలని అన్నారు. పరీక్షలు ముగిసిన తర్వాత జవాబు పత్రాలను సరిగ్గా సీల్ చేసి జేఎన్టీయూహెచ్‌కు అందించాలని, ఉపయోగించని జవాబు పత్రాలను కూడా తప్పనిసరిగా పరీక్ష కేంద్రా ల నుంచి సేకరించాలని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద సీటింగ్ అరెంజ్ మెంట్‌లు పక్కాగా ఉండాలని, అభ్యర్థులకు అవసరమైన తాగు నీరు, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా వంటి సదుపాయాలు కల్పించాలని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన మేర ఇన్విజిలేటర్ నియ మించాలని, అభ్యర్థులు ఏవిధమైన ఎలక్ట్రానిక్, వాచీలు తీసుకురావద్దని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఫస్ట్ఎయిడ్ కిట్, ఓఆర్ఎస్ ప్యాకెట్లతో మెడికల్ టీం ఏర్పాటు చేయాలని, పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వ హణ చర్యలు తీసుకోవాలని, పరీక్ష కేంద్రాల రూట్‌లలో బస్సు నడపా లని అన్నారు. పరీక్షా కేంద్రాల చుట్టూ పక్కల జిరాక్స్ షాపులు మూసి వేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, గీతనగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శారద, కలెక్టరేట్ ఏవో రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# యూరియా టెన్షన్

**కోల్‌సిటీ,-నవభూమి:** ఈ వర్షాకాలం సీజన్‌కు ముందే యూరియా టెన్షన్ మొదలైంది. రాష్ట్రంలో యూరియా సరిపడేంత బఫర్ స్టాక్ (నిల్వలు) లేదు. దీనికితోడు రాష్ట్ర రైతాంగానికి ప్రధాన యూరియా సరఫరా చేసే రామగుండం ఫెర్టిలైజర్ అండ్ కెమికల్స్ లిమిటెడ్(ఆర్ఎఫ్‌సీఎల్)లో వార్షిక మరమ్మతుల కారణంగా యూరియా ఉత్పత్తిని నిలిపివేశారు. మే6వ తేది నుంచి ఉత్పత్తి నిలిచిపోయింది. ఏప్రిల్‌లోనే పరిశ్రమలో వార్షిక మరమ్మతులు చేయాల్సి ఉండగా రైతాంగం నుంచి యూరియా ఒత్తిడిని దృష్టిలో ఉంచుకొని మే నెలలో షడౌన్ చేశారు. ప్లాంట్‌లో కీలకమైన హెచ్‌టీఆర్ మరమ్మతు, అమ్మోనియా పైప్‌లైన్లు, ఇతర యంత్రాల నిర్వహణ చేయాల్సి ఉంది. సాధారణంగా వార్షిక మరమ్మతులకు 30 నుంచి 40 రోజులు పట్టే అవకాశం ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం ఆర్ఎఫ్‌సీఎల్ యాజమాన్యంపై మరమ్మతుల విషయంలో ఒత్తిడి పెడుతుంది. దీంతో ప్రధానమైన హెచ్‌టీఆర్(హీట్ ట్రాన్స్‌ఫర్ రీ ఫార్మర్)ను బైపాస్ చేసి మరమ్మతులు చేస్తున్నారు. తద్వారా పరిశ్రమను త్వరగా ఉత్పత్తి దశలో పెట్టాలని ప్రయత్నిస్తున్నారు.గత ఏడాది 4.68లక్షల టన్నుల సరఫరా ఆర్ఎఫ్‌సీఎల్ పరిశ్రమ ప్రారంభమైనప్పటి నుంచి రాష్ట్ర రైతాంగానికి సకాలంలో యూరియా సరఫరా చేసి ఆదుకుంటుంది. గత ఏడాది 11.94లక్షల టన్నుల ఉత్పత్తి జరుగగా రాష్ట్రానికే 4.68లక్షల టన్నులు సరఫరా చేశారు. మొత్తం ఉత్పత్తిలో 45శాతం రాష్ట్రానికి ఇచ్చి మిగతా యూరియాను ఏపీ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు ఇస్తున్నారు. గత ఏడాది రాష్ట్రంలో నీటి లభ్యత కారణంగా సాగు విస్తీర్ణత పెరిగింది. ఒక వర్షాకాలంలోనే కోటి ముప్పైలక్షల ఎకరాలలో సాగు చేసినట్లు లెక్కలు కట్టారు. యాసంగిలో సాగు విస్తీర్ణం తక్కువ అవుతుందని అంచనా వేసి వ్యవసాయ శాఖ యూరియా నిల్వలను తక్కువస్థాయిలో తెచ్చిపెట్టుకుంది. దీంతో యాసంగిలో యూరియా డిమాండ్ అమాంతంగా పెరగడంతో గొడవలు మొదలయ్యాయి. ఆర్ఎఫ్‌సీఎల్ యుద్ధప్రాతిపదికన ఉత్తర, దక్షిణ తెలంగాణకు యూరియా సరఫరా చేసింది. ఆర్ఎఫ్‌సీఎల్‌లోని భాగస్వామ్య సంస్థ అయిన నేషనల్ ఫెర్టిలైజర్స్ (ఎన్ఎఫ్ఎల్) విజయపురి ప్లాంట్ నుంచి 10వేల టన్నులు తెప్పించి సర్దుబాటు చేసింది.వ్యవసాయశాఖ వద్ద తక్కువ నిల్వలు..వ్యవసాయశాఖ ఏప్రిల్ నుంచే సాధారణంగా బఫర్ స్టాక్ పెట్టుకుంటుంది. వేసవికాలంలో రాష్ట్రంలోని 33 జిల్లాల్లో గోడౌన్లలో యూరియా నిల్వలు ఉంచుతారు. ఆర్ఎఫ్‌సీఎల్ నుంచి ఏప్రిల్ నుంచే యూరియా సరఫరా ఉంటుంది. కానీ ఈసారి రాష్ట్రానికి వర్షాకాలం సీజన్‌లో కేంద్రం నుంచి కేటాయింపులే తక్కువ స్థాయిలో ఉన్నాయి. వానాకాలం




సీజన్‌లో 12లక్షల టన్నుల డిమాండ్ ఉంటే 9.8లక్షల టన్నులే కేటాయించారు. 2.2లక్షల టన్నుల వ్యత్యాసం ఉంది. దీనికి తోడు మే నెలలో లక్షా 50వేల టన్నులు కేటాయించాల్సి ఉండగా కేవలం 50వేల టన్నులే కేటాయించారు. దీనితో యూరియా నిల్వలు వ్యవసాయ శాఖ వద్ద రెండు లక్షల టన్నుల లోపే ఉన్నాయి.




సాధారణంగా వర్షాకాలం సీజన్ ప్రారంభానికి ముందు మూడున్నర లక్షల టన్నులు అందుబాటులో ఉంటేనే యూరియా కొరత లేకుండా ఉంటుంది.ఉత్పత్తి ప్రారంభమైతేనే..ఈఏడాది రోహిణి కార్తెకి ముందే వర్షాలు కురవడం, నైరుతి రుతుపవనాలు వస్తుండటంతో సీజన్ ముందస్తుగా ప్రారంభమయ్యే అవకాశం ఉంది. శ్రీరాంసాగర్ ఆయకట్టు అయిన ఉమ్మడి నిజామాబాద్, కరీంనగర్‌తో పాటు వరంగల్, ఆదిలాబాద్ జిల్లాల్లో మొదట సాగు ప్రారంభమవుతుంది. సాధారణంగా ఆర్ఎఫ్‌సీఎల్ నుంచి రేకుల ద్వారా ఈ జిల్లాలకు మొదట యూరియాను సరఫరా చేస్తారు. తరువాత నాగార్జున్ సాగర్ ఆయకట్టు ప్రాంతాలైన ఉమ్మడి నల్గోండ జిల్లాలకు యూరియా సరఫరా చేస్తారు. జూన్ రెండో వారంలోగా ఆర్ఎఫ్‌సీఎల్‌లో యూరియా ఉత్పత్తి జరిగితే ప్రతీరోజు రెండు రేకుల్లో యూరియాను పంపించే అవకాశం ఉంటుంది. ఇతర రాష్ట్రాలకు యూరియా సరఫరాను నిలిపివేసి మొత్తం యూరియాను రాష్ట్రానికి పంపితే జూన్‌లో 60వేల టన్నుల సరఫరాకు అవకాశం ఉంటుంది. ఇప్పటికే ఎన్ఎఫ్ఎల్ విజయపురి ప్లాంట్ నుంచి 10వేల టన్నుల యూరయను తెప్పించేందుకు ఆర్ఎఫ్‌సీఎల్ ప్రణాళికలు చేస్తుంది. ఆర్ఎఫ్‌సీఎల్‌లో ఉత్పత్తయిన యూరియాను జూన్, జూలై నెలల్లో రాష్ట్రానికి ఇవ్వాలంటే డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫెర్టిలైజర్స్ నుంచి అనుమతులు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ వర్షాకాలం సీజన్‌లో రాష్ట్రానికి యూరియా కేటాయింపులే కేంద్రం కుదించిన పరిస్థితుల్లో ఆర్ఎఫ్‌సీఎల్ నుంచి యూరియా సరఫరా పెంచుతారా అనేది సందేహం కలుగుతోంది.

# వానాకాలం రేషన్ రెడీ

**సిరిసిల్ల-నవభూమి:** వర్షాకాలంలో సబ్సిడీ బియ్యం రవాణాకు ఇబ్బందులు ఎదురవుతుంటాయి. మారుమూల గ్రామాలకు బియ్యం చేరవేసే క్రమంలో బియ్యం తడిసిపోవడం, వాహనాలు వెళ్లే పరిస్థితి లేకపోవడం వంటి సమస్యలు తలెత్తుతాయి. వీటిని అధిగమించడానికి కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ బియ్యం జూన్, జూలై, ఆగస్టు మూడు నెలలకు సంబంధించిన రేషన్ ఒకేసారి ఇవ్వాలని అదేశాలు జారీ చేసింది. లబ్ధిదారులకు రేషన్ దుకాణం చుట్టూ తిరగకుండా మూడు నెలల రేషన్ కోటా ఒకేసారి తీసుకునే వీలు ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం మల్లగుల్లాలు పడుతున్నట్లుగా తెలుస్తోంది. ఏప్రిల్ మాసంలో కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ లబ్ధిదారులందరికి సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టింది. మొదట్లో కొంత ఇబ్బంది ఏర్పడినా సన్నబియ్యం బాగానే ఉన్నాయనే ప్రచారం జరిగింది. సన్నబియ్యం రావడంతో బహిరంగ మార్కెట్‌లో బియ్యం ధర కూడా పడిపోయింది. రేషన్ బియ్యం అమ్మకాలు కూడా లేకుండా అక్రమాలకు చెక్ పడింది. ఇదంతా బాగానే ఉన్నా కేంద్ర ప్రభుత్వం మూడు నెలల బియ్యం పంపిణీ చేయాలని ఆదేశించడంతో మూడు నెలల సన్నబియ్యం సమకూర్చడంపై చర్చ జరుగుతోంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో సన్నబియ్యం పంపిణీతో 95 శాతానికి పైగానే రేషన్ బియ్యం తీసుకోవడం గమనార్హం. మూడు నెలల కోటా బియ్యం కూడా సక్రమంగా పంపిణీ చేయాలని ప్రభుత్వం భావిస్తున్నా తమ ఆర్థిక సమస్యలను అర్థం చేసుకొని అడ్వాన్స్‌గా కమీషన్ కూడా ఇవ్వాలని రేషన్ డీలర్ల సంఘం ప్రతినిధులు కోరుతున్నారు.జిల్లాలో మూడు నెలల రేషన్ బియ్యం కోటా 98.59 లక్షల కిలోలు రాజన్న సిరిసిల్ల జిల్లాలో మూడు నెలలకు సంబంధించిన సన్నరకం బియ్యం 98.59 లక్షల కిలోలు లబ్ధిదారులకు పంపిణీ చేయాల్సి ఉంటుంది. జూన్, జూలై, ఆగస్టుకు సంబంధించిన రేషన్ కోటా అలాట్‌మెంట్ కూడా జరిగింది. రేషన్ బియ్యం ఒకేసారి రానున్న క్రమంలో డీలర్లు కూడా కోటా విడుదలకు సంబంధించి నిల్వ చేసేందుకు గోదాములు లేకపోవడంతో ప్రధాన గోదాము నుంచి అవసరం మేరకు బియ్యం పంపిణీ చేసే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలో 345 రేషన్ దుకాణాలు ఉండగా, 1,77,851 రేషన్ కార్డులు ఉన్నాయి. ఇందులో అంత్యోదయ కార్డులు 13,748, ఆహార భద్రత కార్డులు 1,63,900, అంత్యోదయ అన్నయోజన కార్డులు 203 ఉన్నాయి. వీటి పరిధిలో లబ్ధిదారులు 5,35,920 మంది ఉన్నారు. ఇందులో అంత్యోదయ లబ్ధిదారులు 37,389 మంది, ఆహార భద్రత లబ్ధిదారులు 4,98,324 మంది, అంత్యోదయ అన్నయోజన లబ్ధిదారులు 207 మంది ఉన్నారు.



# ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలి




**సిరిసిల్ల -నవభూమి:** మావోయిస్టు లను ఏరివేసేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరే షన్ కగార్‌ను వెంటనే నిలి పివేసి వారితో చర్చలు జర పాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు స్కైలాబ్‌బాబు డిమాండ్ చేశారు. సిరిసిల్ల పట్టణం బీవైనగర్‌లోని అమృత్‌లాల్‌శుక్లా కార్మిక భవనంలో శనివారం సీపీ ఎం జిల్లా కమిటీ సమావే శం జిల్లా కార్యదర్శి మూషం రమేష్ అధ్యక్ష తన జరిగింది. సమావేశానికి హాజరైన స్కై లాబ్‌బాబు మాట్లాడుతూ ఛతీస్‌గఢ్ రాష్ట్రం లోని నారాయణపూర్ జిల్లాలోని అబూజ్‌మా డ్ అడవుల్లో మావోయిస్టు పార్టీ కేంద్ర కమి టీ కార్యదర్శి నంబాల కేశవరావు అలియన్ బస్వరాజుతోపాటు 27మంది నక్సలైట్లను కేంద్ర ప్రభుత్వ పోలీసు బలగాలు ఎన్‌కౌంట ర్ పేరుతో కాల్చిచంపడాన్ని సీపీఎం తీవ్రం గా ఖండిస్తోందన్నారు. బీజేపీ ప్రభుత్వం తన క్రూరమైన వైఖరిని మార్చుకొని మావోయిస్టు లతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. మావోయిస్టులు చర్చలు జరపాలంటూ అనేక సార్లు కేంద్ర ప్రభుత్వానికి విన్నపాలను చేసి నా నిర్లక్ష్యం చేసిందన్నారు. కేంద్రంలో అధికా రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఛతీస్‌గఢ్ రాష్ట్ర ప్రభుత్వంతో చర్చల ద్వారా పరిష్కారా న్ని కనుగొనే మార్గాన్ని వదిలేసి, హింసతో కూడిన విధానాన్ని అనుసరిస్తోందని, ఇవి ముమ్మాటికీ కేంద్ర ప్రభుత్వ హత్యలేనని అన్నారు.కేంద్ర హెూంశాఖ మంత్రి, ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రిలు చేసి న ప్రకటనల్లో చర్చలు అవసరం లేదని పేర్కొనడం ఫాసిస్టు లక్ష ణాలను ప్రతిబింబిస్తున్నాయని, ఇవి ప్రజాస్వామ్యానికి వ్యతిరేకం గా ఉన్నాయన్నారు. మావోయిస్టు ల రాజకీయ విధానంపై సీపీఎం వ్యతిరేకంగా ఉన్నప్పటికీ చర్చల కోసం వచ్చిన వారి విజ్ఞప్తిని ప్రభుత్వం అంగీకరించి తక్షణమే పారామిలిటరీ పోలీసు కార్యకలా పాలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభు త్వం నరమేధాన్ని నిలిపివేసి శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి, జివ్వాజి విమ ల, కోడం రమణ, మాల్లారపు అరుణ్ కుమా ర్, సభ్యులు ముక్తికాంత అశోక్, అన్నల్‌దాస్ గణేష్, సూరం పద్మ, గురజాల శ్రీధర్, మల్లా రపు ప్రశాంత్, శ్రీరాముల రమేష్‌చంద్ర తది తరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

**సిరిసిల్ల -నవభూమి:** వర్షాకాలం ప్రారంభం అవుతు న్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులపై వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా వైద్యా ధికారి డాక్టర్ రజిత సూచించారు. సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్‌లోని వైద్య అరోగ్య శాఖ కార్యాలయంలో శనివారం సీజనల్ వ్యాధులపై జిల్లా ప్రాథమిక అరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సిబ్బందితో సీజనల్ వ్యాధుల నివారణపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రజిత మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న సమయంలో ప్రబలే వ్యాధుల నుంచి ప్రజలను రక్షించేం దుకు ముందు జాగ్రత్తగా రక్త నమూనాలను సేకరించి ఆర్‌డీటీ పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేయాలన్నారు. గ్రామాలు, పట్టణాల్లోని ఇళ్లలో ఐఆర్‌ఎస్‌ను స్ప్రే చేయించడం, ఇంటి అవరణలోని తొట్టెల్లో టైర్లలో, కూలర్లలో నీటి నిల్వలు లేకుండా ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డేను పాటించి దోమలు కుట్టకుండా జాగ్రత్తలు పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి రోజు రోజువారీ వివరాలను జిల్లా వైద్య అరోగ్య శాఖ కార్యాలయంలో అందించాలని అదేశించారు. ఈ సమావేశంలో వైద్యాధి కారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# రోడ్డుకు అడ్డుగా ఉన్న భవనం కూల్చివేత

**కోల్‌సిటీ-నవభూమి:** పెద్దపల్లి జిల్లా గోదావరిఖని మార్కండేయకాలనీ ప్రధాన రహ దారిపై ఉన్న ఓ భవనం చూస్తుండగానే శనివారం ఒక్కసారిగా కుప్పకూలింది. భవన శిథిలాలు ఎక్స్ కావేటర్‌పై పడడంతో ఆపరేటర్ క్షేమంగా బయట పడ్డాడు. దీంతో పెనుప్రమాదం తప్పింది. రామ గుండం నగరపాలక సంస్థ పరిధిలోని మార్కండే యకాలనీ రాజేష్ థియేటర్-అడ్డగుంటపల్లి 60 అడుగుల రహదారిలోని భవనాన్ని తొలగించా ల్సిందిగా గతంలో పలుమార్లు కార్పొరేషన్ యజమా నిని కోరింది. ఈ భవనం కొన్నేళ్లుగా ఖాళీగా ఉండడం, వర్షానికి స్లాబుల లీకేజీలతో శిథిలావస్థకు చేరింది. కార్పొరేషన్ ఇంజనీర్లు భవనం శిథిలావస్థకు చేరిందని, వర్షాకాలంలో ప్రమాదకరంగా మారుతు దంటూ కమిషనర్‌కు నివేదిక ఇచ్చారు. ఈ నివేదిక ఆధారంగా అత్యవసర పరిస్థితుల్లో భవనాన్ని కూల్చి వేసినట్టు కార్పొరేషన్ యంత్రాంగం పేర్కొంటుంది. శనివారం ఉదయం భవనం కూల్చివేసేందుకు కార్పొ రేషన్ టౌన్ ప్లానింగ్ విభాగం ఎక్స్‌కావేటర్‌ను తీసుకువచ్చింది. రాజేష్ థియేటర్ వైపు ఉన్న భవ నం భాగాన్ని కూల్చివేస్తుండగా భవనం ఒక్కసారిగా కుప్పకూలింది. రెండు అంతస్థుల భవనం ఒకేసారి కూలిపోవడంతో శిథిలాలు ఎక్స్‌కా వేటర్‌పై పడ్డాయి. ఆపరేటర్ క్షేమంగా బయటగా పడగా వాహనం బోల్తా పడింది. ఒకేసారి భవనం కూలిపోవడంతో స్థాని కులు భయాందోళనకు గుర య్యారు. జనం పరు గులు పెట్టారు. పెద్ద ఎత్తున దుమ్ము వ్యాపించింది. 20ఏళ్లుగా వివాదంలోనే భవనం..గోదావరిఖనిలో అభివృద్ధి చెందు తున్న ప్రాం తంలో ప్రధానమైన రాజేష్ థియేటర్, అడ్డగుంటపల్లి రహదారిని విస్తరించేందుకు కార్పొ రేషన్ ప్రయత్ని స్తున్నది. 60అడు గుల ఈ రహదారిని 80అడుగు లుగా మార్చాలని డిమాండ్ కూడా ఉంది. మార్కండేయకాలనీ ప్రధాన రహదారి ఆరంభంలోనే రోడ్డుపై భవనం ఉంది. ప్రధాన రహదారి విస్తరించినా ఈ భవనం తొలగించలేదు. భవన యజమాని కోర్టును ఆశ్రయించడంతో చట్ట ప్రకారం వ్యవహరించాలని ఆదేశాలు జారీ అయ్యాయి. మొదట ప్రత్యామ్నాయ స్థలాన్ని ఆశించగా మున్సి పల్ చట్టం ప్రకారం సాధ్యం కాదని ప్రభుత్వం పేర్కొన్నది. దీంతో టీడీఆర్‌లు జారీ చేసేందుకు ప్రయత్నాలు జరిగాయి. సుమారు 20ఏళ్లుగా ఇక్కడ విస్తరణ సాధ్యపడలేదు. భవనం రోడ్డుపై ఉండ డంతో అందులో వ్యాపారం చేసేందుకు ఎవరూ ముందుకు రాకపోవ డంతో ఖాళీగా ఉంటుంది. దీంతో భవనం శిథిలావస్థకు చేరింది.భవనం కూల్చివేతలో రక్షణ చర్యల లోపం రామగుండం నగరపాలక సంస్థ శనివారం గోదావరిఖని మార్కండేయ కాలనీ ప్రధాన రహ దారిపై రోడ్డుపై ఉన్న భవనం కూల్చివేత సమ యంలో సరైన రక్షణ చర్యలు తీసుకోలేదనే విమ ర్శలు వస్తున్నాయి. సాధారణంగా రోడ్డు విస్తరణ సమయంలో కొంత భాగం కూల్చివేసే సమయంలో జనసంచారం నిలిపివేయడం, చుట్టుపక్కల కట్టడాలకు ఇబ్బందులకు కలుగకుండా తొలగించడం, విద్యుత్ సరఫరా నిలిపివేయ డం వంటి ముందస్తు చర్యలు తీసుకుంటారు. కానీ మార్కండేయకాలనీ రహదారిపై ఉన్న భవనం శిథిలావస్థలో ఉన్నది. కూల్చివేత సమయంలో డ్రిల్లింగ్ యంత్రాలు వినియోగించి పై స్లాబులు తొలగించిన తరువాత భవనాన్ని నేలమట్టం చేస్తారు. కానీ ఎక్స్‌కావేటర్‌తో కూల్చివేసే ప్రయత్నంలోనే అకస్మాత్తుగా భవనం మొత్తం కూలిపోయింది. భవనం మొత్తం ప్రధాన రహదారి వైపు పడిపోయింది. విద్యుత్ స్తంభాలు, తీగలు తెగిపడ్డా యి. ఈ పక్కన ఉన్న భవనాలకు నష్టం జరగకున్నా భవనం ఒక్కసారిగా కూలిపోవడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. పోలీసులు ముందస్తు రక్షణ చర్యలు చేపట్టడంతో జన సంచారం లేకపోవడంవల్ల ఎలాంటి నష్టం జరగలేదు. శిథిల భవనాలను తొలగించిన సమయంలో సరైన రక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉండేదని స్థానికులు పేర్కొంటున్నారు.



# ఆయిల్ పామ్ సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలి

**కరీంనగర్ -నవభూమి:** రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని, ఈ సాగులో ఆయిల్ పామ్‌కు ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. లోహియా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగుపై 'బంగారు రైతు' అవగాహన కార్యక్రమాన్ని కరీంనగర్‌లోని కేఎస్ఎల్ గార్డెన్‌లో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరై మాట్లాడారు. కేవలం వరి మాత్రమే కాకుండా ప్రత్యామ్నాయ పంటలపై కూడా రైతులు దృష్టి సారించాలని అన్నారు. డిమాండ్ ఎక్కువగా ఉండి ఉత్పత్తి తక్కువగా ఉండే పంటలపై దృష్టి పెట్టాలన్నారు. ఒక సీజన్‌లో వరి వేస్తే మరో సీజన్‌లో ప్రత్యామ్నాయ పంట వేయాలని సూచించారు. ప్రత్యామ్నాయ పంటలలో ఆయిల్ పాం సాగు ప్రయోజనకరమైనదని తెలిపారు. ఈ పంటలో అంతర పంట కూడా సాగు చేయవచ్చని అన్నారు. మూడు సంవత్సరాల పాటు కష్టపడితే 30 సంవత్సరాల నికర ఆదాయం ఈ పంట ద్వారా చేకూరుతుందని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం నాలుగు సంవత్సరాలకు ఎకరానికి 51 వేల రూపాయల వరకు సబ్సిడీ ఇస్తుందని తెలిపారు. ఎకరానికి 22,500 రూపాయల సబ్సిడీ బిందు సేద్యం కోసం అందిస్తుందని వివరించారు. జిల్లాలో కేవలం 320 మంది రైతులు మాత్రమే 1,200 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేస్తున్నారని అన్నారు. ఈ సాగు విస్తీర్ణాన్ని ఈ ఏడాది 3 వేల ఎకరాల వరకు విస్తరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఆయిల్ పామ్ ద్వారా రైతులు లాభాలను ఆర్జించవచ్చని అన్నారు.



లోహియా కంపెనీ సీఈఓ సిద్ధాంత్ లోహియా మాట్లాడుతూ జిల్లాలో విలేజ్ అవుట్ రీచ్ కార్యక్రమం ద్వారా ప్రతి రైతును కలిసి బంగారు రైతుగా మార్చేందుకు లోహియా గ్రూపు చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ఆయిల్‌పామ్ పంటసాగు చేసే రైతులకు గోల్డ్ స్కీమ్, బంపర్ లక్కీడ్రా గురించి రైతులకు వివరించారు. జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం యశ్వంతరావుపేటలో సెప్టెంబరు 4వ తేదీన ఫ్యాక్టరీ శంఖుస్థాపన చేయనున్నట్లు సీఈఓ తెలిపారు. జిల్లా ఉద్యానవన అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆయిల్‌పామ్ సాగు ద్వారా ఏడాదికి 4 నుంచి 6 లక్షల ఆదాయం పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, లోహియా సంస్థ సీఈవో సిద్ధాంత్ లోహియా, ప్రతీక్ పట్నాయక్, కరీంనగర్ ఇన్‌చార్జి భరత్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రిపదవి వస్తోందంటే కావ్యతోసహా కడియం బీజేపీలో చేరడం ఖాయం

**లింగాల గణపురం-నవభూమి:** కేంద్ర మంత్రి పదవి వస్తుందంటే వెన్నుపోటు పొడిచే అలవాటు ఉన్న కడియం శ్రీహరి తన కూతురు కావ్య తో సహా ఆయన మళ్లీ కాంగ్రెస్ వెన్నుపోటు పొడిచి బీజేపీలో చేరడం ఖాయమని స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ఆరోపించారు. లింగాల గణపురంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఓ పక్క అప్పు పుట్టడం లేదని, తనను చెప్పులు ఎత్తుకెళ్లే దొంగలా కేంద్రం చూస్తోందని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటిస్తుంటే.. ఇక్కడ కడియం శ్రీహరి మాత్రం నియోజకవర్గానికి రూ.కోట్లాది తీసుకొచ్చి అభివృద్ధి చేస్తున్నానని కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారన్నారు. రాజకీయంగా భిక్ష పెట్టిన ఎన్‌టీఆర్‌ను వెన్నుపోటు పొడిచి చంద్రబాబు చంకన చేరాడని, ఆ సమయంలో రామారావుపై చెప్పులు విసిరిన ఘనుడు కడియం అని అన్నారు.ఆ తర్వాత మంత్రి పదవులు ఇచ్చిన చంద్రబాబును కాదని ద్రోహం చేసి బీఆర్‌ఎస్లో చేరాడని పేర్కొన్నారు. ఇక్కడ కూడా కేసీఆర్ ఎంపీగా, ఎమ్మెల్సీగా, డిప్యూటీ సీఎంగా కూతురుకు ఎంపీ టికెట్ ఇచ్చిన తర్వాత కాంగ్రెస్కు రూ.200 కోట్లకు అమ్ముడుపోయి కేసీఆర్‌కు కడియం ద్రోహం చేశాడని మండిపడ్డారు. ఈసమావేశంలో టిఆర్ఎస్ నాయకులు బసవ గాని శ్రీనివాస్ గౌడ్, చౌదర పెల్లి శేఖర్, ఎదునూరి వీరన్న, దుంబాల భాస్కర్ రెడ్డి, గండి యాదగిరి, ఒడుగుల భాగ్యలక్ష్మి, గట్టగల శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.